# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.18.07.2018.**

## వివిధ జిల్లాలో పదకొండు ఇంటి దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు పాత నేరస్థులు అరెస్ట్

***వారి వద్దనుండి దొంగతనానికి పాల్పడిన 11 కేసులలో రూ.2.50 లక్షల విలువ చేసే బంగారం మరియు నగదు స్వాధీనం***

విజయవాడ ఇంచార్జ్ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతీ రాణా ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కదలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది. 18. 07. 2018న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శివాలయం వీధిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇబ్రహీంపట్నం, నందిగామ, విజయవాడ వైఎస్ఆర్ కాలనీకి చెందిన ముగ్గురు పాత నేరస్థులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో విజయవాడ నగరంలోని వివిద ప్రాంతాలలో రాత్రి సమయంలో తిరుగుతూ తాళాలు వేసి ఉన్న ఇళ్ళను నిశితంగా పరిశీలించి ఎవరికీ అనుమానంరాకుండా దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడి అయినది. ఈ క్రమంలో వీరు విజయవాడ పరిధిలోని నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, వాటితో పాటు కృష్ణా జిల్లాలో గుడివాడ ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, రాబర్ట్‌సన్ పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, గుంటూరు జిల్లా తెనాలి మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, ప్రకాశం జిల్లా ఒంగోలు తాలూకా పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, తూర్పుగోదావరి జిల్లా తుని పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, మొత్తం-11 నేరాలకు పాల్పడినట్లు వెల్లడి కావడంతో నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ. 2. 50 లక్షల విలువ చేసే బంగారం మరియు నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ క్రమంలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయా పోలీస్‌స్టేషన్‌లలో కేసులు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసులు అనుమానితులు మరియు పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేసి సిసిఎస్ పోలీసు వారికి అందిన సమాచారం మేరకు ది. 18. 07. 18న విజయవాడ, ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శివాలయం వీధిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు పాత నేరస్థులను అరెస్ట్ చేసి, **వారి వద్ద నుండి రూ. 2. 50 లక్షల విలువ చేసే బంగారం మరియు నగదును** స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--